

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 148 ఎడిటర్ : జి.రాజేష్ ఆదివారం 23 ఆగష్టు 2026 పేజీలు : 6 వెల రూ. 4.00

## 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి

- టీడీపీకి కార్యకర్తలే వెన్నెముక
- కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ
- టిడిపి జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్
- టిడిపి శ్రేణులు ఐక్యంగా వైసిపిని అడ్డుకోవాలి
- టిడిపి కేడర్ సమావేశంలో లోకేశ్

విజయనగరం,ఐఎన్‌బిటైమ్స్

టీడీపీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అయ్యారో తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ శ్రేణుల్లో చాలామందిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన లోకేశ్.. ఎక్కడెక్కడ అక్రమ కేసులు నమోదు చేశారో వాటన్నింటినీ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తోందని,

2లో



## జోరుగా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం

-20 వేల హెక్టార్లలో 2 కోట్లకిపైగా సీడ్ బాల్స్ వెదజల్లారు

-శరవేగంగా అడవుల పునరుద్ధరణ కార్యక్రమం



2లో

## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం



2లో

## మూడు దశాబ్దాల వెలిగొండ కల సాకారం

- 31న వెలిగొండ ద్వారా నీళ్లు విడుదల
- మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం అందించిన సీఎం చంద్రబాబు



అమరావతి,ఐఎన్‌బిటైమ్స్

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల 30 ఏళ్ల ఆకాంక్షలు నెరవేరేలా వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభించి నీళ్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. క్యాంపు కార్యాలయంలో శనివారం వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో రూ.250 కోట్ల పరిహారం చెక్కును సీఎం చంద్రబాబు అందించారు. దీంతో ఇప్పటి వరకూ 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. మొదటి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. 48 రోజుల్లోనే నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.768 కోట్లను చెల్లించింది.

## అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మానాలు తొలగిస్తాం

అక్రమ నిర్మాణాదారులను ఎవ్వరినీ వదలం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



హైదరాబాద్, ఐఎన్‌బిటైమ్స్

అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని

మిగతా 2లో

## ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామం




- పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర
- పరిశ్రమలు, ఫార్మా కేంద్రాలు, పెట్టుబడులతో నాలెడ్జ్ ఎకానమీ
- డేటా సెంటర్లపై కొందరు తప్పుడు ప్రచారం
- ప్రారంభంకాకుండానే నీళ్లు ఇంకిపోతున్నాయని అపోహలు సృష్టి
- ప్రతిగ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి
- మన ఊరు--మన బాధ్యతతో స్వచ్ఛాంధ్ర సాధిద్దాం

మాడుగుల,ఐఎన్‌బిటైమ్స్

ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి ఇక బెల్లానికి మాత్రమే ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాదని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలకు కేంద్రంగా మారుతోందని చెప్పారు. అనకాపల్లిని అన్ని కంపెనీలకు కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలమండ కోడూరులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో



## నల్లమల సాగర్ కు కృష్ణా జలాలు

- 31న సీఎం చేతుల మీదుగా వెలిగొండ ప్రారంభోత్సవం
- నిర్వాసితులకు నేడు మరో 250 కోట్లు పరిహారం పంపిణీ
- జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

మిగతా 2లో

## మున్సిపాల్టీల్లో రూ.10,200 కోట్లతో రక్షిత తాగునీటి సదుపాయం

- రూ.5500 కోట్లతో రహదారుల నిర్మాణం
- మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత
- రాష్ట్ర పట్టణ పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ




అమరావతి, ఐఎన్‌బిటైమ్స్

రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాల్టీల్లో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, ఇందులో భాగంగా రహదారులు, రక్షిత తాగునీరు, కాలువలు, వీది దీపాలు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వంటివి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పట్టణ పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. గత వైకాపా

మిగతా 2లో

# 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి

అయితే టీడీపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది' అని వ్యాఖ్యానించారు.మూడు పర్యాయాల పాటు టీడీపీ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేడర్ సమావేశం అనంతరం 2023-24 సంవత్సరంలో 'భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉత్తమ పనితీరు కనబరిచిన 100 మంది టీడీపీ కార్యకర్తలకు నారా లోకేశ్ ప్రశంసాపత్రాలు అందజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా కేడర్‌లో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో విద్యా పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం



హైదరాబాద్,ఆగస్ట్22

తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## జోరుగా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం

అమరావతి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ 50 శాతం గ్రీన్ కవర్ సంకల్పం సాకారం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. క్షీణించిన అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపొందించే లక్ష్యాలతో ఆయన ప్రారంభించిన సీడ్ బాల్స్ విస్తరణ కార్యక్రమం లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమం నిర్దేశిత లక్ష్యంలో 85 శాతం వరకు పూర్తయ్యింది. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమాజాలు, ఎన్జీవోలు, వివిధ శాఖల సమన్వయంతో ఇప్పటి వరకు సుమారు 2.06 కోట్ల సీడ్ బాల్స్ ను వెదజల్లే ప్రక్రియ పూర్తయ్యింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మూలపాడు ఎకో పార్క్ లో మొదటి విత్తన బంతిని తయారు చేసి అధికారులు, ప్రజల్లో పవన్ కళ్యాణ్ నింపిన స్ఫూర్తి 2.82 కోట్ల సీడ్ బాల్స్ తయారీకి బీజం వేసింది. ఉప ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్వదేశీ, బహుళ ప్రయోజన జాతుల వృక్షాలకు చెందిన విత్తనాలతో తయారు చేసిన సీడ్ బాల్స్‌లో మెజారిటీ భాగాన్ని క్షీణించిన అటవీ ప్రాంతాల పునరుద్ధరణకు వినియోగించారు. ఇందుకోసం డ్రోన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. వాతావరణ పరిస్థితుల ఆధారంగా ఇప్పటి వరకు 20,929 హెక్టార్ల విస్తీర్ణంలో సీడ్ బాల్స్ విస్తరణ ప్రక్రియను పూర్తి చేశారు. అటవీ అంచుల్లో క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది, సరిహద్దు గ్రామాల ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.అటవీ ప్రాంతాల్లో వర్షపాతం కొంత మెరుగవడంతో మానవ వనరులు అడుగుపెట్టలేని అడవుల మధ్య ప్రాంతాల్లో వృక్ష సంపద క్షీణించిన ప్రాంతాలను డ్రోన్ల సాయంతో గుర్తించి సీడ్ బాల్స్ వెదజల్లారు. ప్రాంతాల వారీగా భౌగోళిక పరిస్థితుల అనుకూలతల ఆధారంగా విత్తనాలను ఎంపిక చేశారు. తిరుపతి, అనంతపురం, కర్నూలు, గుంటూరు, రాజమహేంద్రవరం, ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల పరిధిలో ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగింది. అటవీశాఖ క్షేత్రస్థాయి సిబ్బంది సీడ్ బాల్స్ తయారీ, రవాణా, విస్తరణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సీజన్‌లో 3 కోట్లకు పైగా విత్తన బంతులు వెదజల్లాలన్న లక్ష్యాన్ని పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అటవీ అధికారులు ముందుకు తీసుకువెళ్తున్నారు.

# మున్సిపాల్టీల్లో రూ.10,200 కోట్లతో రక్షిత తాగునీటి సదుపాయం

ప్రభుత్వం మున్సిపాల్టీల్లో ప్రజలు చెల్లించిన పన్నులు ఇతర అవసరాలకు మళ్లించటం జరిగిందన్నారు. వాస్తవానికి స్థానిక సంస్థలకు వచ్చిన ఆదాయాన్ని కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆయా సంస్థల అవసరాలకు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. కానీ చట్టాలను వారికి వారికి ఇష్ట మొచ్చినట్లుగా మార్చేశారని ఆరోపించారు. చెత్తపై పన్నువేసిన చెత్త ప్రభుత్వమని విమర్శించారు. చెత్తపై పన్నువేసిన ప్రభుత్వం రాష్ట్రంలో 153 టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందని విమర్శించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 140 టన్నుల చెత్తను తొలగించటం జరిగిందన్నారు. 2014 తెదేపా హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే ప్లాంట్‌లు సుమారు 10 వరకు ఏర్పాటుచేయగా, గత ప్రభుత్వం కేవలం విశాఖ, గుంటూరుల్లో మాత్రమే వీటిని ఉంచిందని, మిగిలిన వాటిని తొలగించిందని ఆరోపించారు. అవన్ని ప్రస్తుతం ఉంటే చెత్త ఉండేది కాదన్నారు. విశాఖపట్నం ప్లాంట్‌ను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. చెత్తపై పన్ను వేసిన ప్రభుత్వం రూ.10లక్షల కోట్లను అప్పులు చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. అయితే ప్రజలకు కనీస అవసరాలను అందించాలన్న ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, అర్బన్ ఛాలెంజ్ ఫండ్(యుసిఎఫ్) కింద రూ.4200 కోట్లతో యూజీడీ పనులు చేపడుతున్నామన్నారు. అలానే రక్షిత తాగునీటిని అందించేందుకు వీలుగా అమృత్ పథకం, ఇతర పథకాల ద్వారా రూ.10,200 కోట్లతో పైపులైన్ పనులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో ప్రతీ ఇంటికి రక్షిత తాగునీటిని అందించటమే



లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అలానే అన్ని మున్సిపాల్టీల్లో రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు రూ.5500 కోట్లను మంజూరు చేశారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా యూజీడీ, తాగునీటి పైపులైన్ల కోసం పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తైన వెంటనే రహదారుల పనసులు చేపట్టటం జరుగుతుందన్నారు. ఏడాది లోగా అన్ని రకాల మౌళిక సదుపాయల కల్పనను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. వీఎంఆర్‌డీఏ పరిధిలోని నర్సీపట్నం, నెల్లిమర్ల, యలమంచలి, విజయనగరం, తదతర మున్సిపాల్టీలకు యూజీడీ, డ్రైనేజీ పనుల కోసం రూ.269 కోట్లను కేటాయించామని, ఎలమంచిలి రూ.24 కోట్లు, నెల్లిమర్లకు రూ.24 కోట్లు, నర్సీపట్నంకు రూ.27 కోట్లు, విజయనగరంకు రూ.194 కోట్లను కేటాయించటం జరిగిందన్నారు. అలానే ఆయా మున్సిపాల్టీల్లో రహదారుల నిర్మాణం కోసం మరో రూ.139 కోట్లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరగా, వాటిని కూడా మంజూరు చేయటం జరుగుతుందన్నారు.

## మూడు దశాబ్దాల వెలిగొండ కల సాకారం

నిర్వాసితులకు మరో రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ద్వారా మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు, 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. వెలిగొండ నిర్వాసితులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడు తూ ఆయా జిల్లాల ప్రజల 30 ఏళ్ల కలను సుసాధ్యం చేసి చూపించాం. సీఎంగా 1995లో ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు రైతులు సాగు, తాగునీరు ఇవ్వాలని కోరారు. 1996లో నేనే ప్రాజెక్టుకు రూపకల్పన చేసి శంకుస్థాపన చేసి 2026లో ప్రారంభిస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేసి ఇప్పుడు ప్రారంభించేలా రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేశాం. నాడు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించటం నా అదృష్టం. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా 50 శాతం లోటు వర్షపాతం ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్లు రాలేదు. చాలా పొదుపుగా నీటిని వినియోగించుకోవాల్సి ఉంది. ఇబ్బందులు ఉన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ వెలిగొండ ప్రాజెక్టును పూరి_ చేసి నీరు ఇవ్వాలని సంకల్పించుకున్నాం. 2021లోనే దీనిని పూర్తి చేసి నీరివ్వాల్సి ఉన్నా గత పాలకులు చేసిన డ్రామాలతో అది సాధ్యం కాలేదు. పోలవరం పూర్తి చేసి కృష్ణాడెల్టాకు, శ్రీశైలంలో నీరు పొదుపు చేసి ప్రకాశం, నెల్లూరు, కడప, రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వొచ్చు. గంగా-గోదావరి- కావేరి అనుసంధానించాలని సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించాను.

# ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామం

ఈ సందర్భంగా స్వచ్ఛ అలమండ కోడూరుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిన గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనకాపల్లి జిల్లా ఎన్డీఏకు కంచుకోటగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో అనకాపల్లికి పెట్టుబడులు రాకపోవడంతో జిల్లా వెనుకబడిపోతుందని చాలామంది ఆందోళన చెందారని, ఇప్పుడు విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ సిటీ నిర్మాణం జరుగుతోందని, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు మణిహారంగా ఏఎస్ఆర్ విమానాశ్రయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని సీఎం చెప్పారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు రెక్కలు తొడుగుతుందని అన్నారు. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు సైతం మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. దేశంలో తొలిసారిగా క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తామని చెప్పారు. ఈ ప్రాంత యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, సమన్వయంతో అనకాపల్లిని భవిష్యత్తులో రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**డేటా సెంటర్లకు పోలవరం నీళ్లు:**

డేటా సెంటర్లపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం విమర్శించారు. డేటా సెంటర్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకముందే నీళ్లు ఇంకిపోతాయని ప్రచారం చేయడం సరికాదన్నారు. ఒక డేటా సెంటర్ ప్రారంభిస్తే ఐదు డేటా సెంటర్ల స్థాయికి ప్రాజెక్టులు వచ్చాయని, ఐదు గిగావాట్ల సామర్థ్యం ఇక్కడికి వస్తే లక్షలాది మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని తెలిపారు. పోలవరం నుంచి వచ్చే నీటితో అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువును నింపుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లికి గోదావరి నీటిని తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లికి నీరు పారిస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులను రూ.29 కోట్లతో చేపడతామని, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. 30 ఏళ్ల క్రితం శ్రీకారం చుట్టిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల31న ప్రారంభిస్తున్నామని సీఎం ప్రకటించారు. రెండేళ్లలో రాష్ట్రంలో రూ.2,250 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామని తెలిపారు.

**పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి:**

అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలు రావడం మాత్రమే కాదని సీఎం అన్నారు. పరిశుభ్రమైన ప్రాంతాలు, స్వచ్ఛమైన పర్యావరణం కూడా అభివృద్ధిలో భాగమేనని చెప్పారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత, సమాజహితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్నీ మనవే అన్న భావనతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ధర్మ కోనేరు పునరుద్ధరణ చేపట్టడాన్ని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను సీఎం అభినందించారు.

# నల్లమల సాగర్ కు కృష్ణా జలాలు

అమరావతి, వెనుకబడిన, ఫ్లోరైడ్ భాదిత ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టును ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. ఈ ప్రాజెక్టు ఫేజ్- 1 ప్రారంభం ద్వారా 10.7 టిఎంసిల కృష్ణమ్మ జలాలను నల్లమల సాగర్ కు ప్రవహింపజేయబోతున్నామని ఆయన వివరించారు. వెలిగొండ నిర్వాసితులకు సంబంధించి మూడవ విడతగా శనివారం ఉదయం 250 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి పంపిణీ చేసినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద రామానాయుడు మీడియాతో మాట్లాడారు.
ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు ఉద్దేశించిన వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ జిల్లాల ప్రజల దశ, దిశ మారబోతోందని ఆయన అన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు వెలిగొండకు శ్రీకారం చుట్టారని, మళ్లీ ఆయనే, నేడు ముఖ్యమంత్రిగా వెలిగొండను ప్రారంభించబోతుండటం ఒక చరిత్రగా రామానాయుడు అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల 4.47 లక్షల ఎకరాలకు సాగు, 23 లక్షల మందికి త్రాగు నీరందుతుందని ఆయన చెప్పారు.
అలాగే వెలిగొండ నిర్వాసితులకు మూడు దశల్లో కేవలం 40 రోజుల వ్యవధిలో 760 కోట్ల రూపాయలను అందజేయటం, నిర్వాసితుల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న బాధ్యతకు, ఆదరాభిమానాలకు నిదర్శనం అన్నారు. వెలిగొండ కు భూములు ఇచ్చిన త్యాగాధనులకు పరిహారం ఇచ్చాకే, నీళ్ళు వదలాలని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 2250 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రెండేళ్లలో ఇచ్చిన సంగతి కూడా ఆయన తెలియజేశారు.
మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్ళలోనే, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వాసితులకు 3 వేల కోట్లు పరిహారం అందజేశామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు లో అర్హత ఉన్న ఆఖరి నిర్వాసితుడి వరకు న్యాయం చేస్తామని రామానాయుడు హామీ ఇచ్చారు.

## అంజయ్యనగర్‌లో అక్రమ నిర్మానాలు తొలగిస్తాం

ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారని వివరించారు.
నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని రంగనాథ్ అన్నారు. చుట్టుపక్కల ఉన్న భవనాలను పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తామని తెలిపారు. బిల్డర్ సాజిద్ 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాజిద్ పరారీలో ఉన్నారని చెప్పారు.

# 50 గజాల స్థలంలో ఎన్ని అంతస్తులు కట్టాలి?

## రూల్స్ ఏం చెబుతున్నాయ్..?

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 22. శేరిలింగంపల్లి ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలోని గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. నాలా పక్కనే 50 గజాల చిన్న స్థలంలో ఇంత భారీ నిర్మాణం చేపట్టడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

ఈ ఘటనలో మృతులను ఉమేశ్ కారే (34), మోపత్ (42)గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన వీరిద్దరూ టైల్స్ కార్మికులుగా పనిచేస్తూ కొండాపూర్‌లో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. నిర్మాణం పూర్తయి అద్దెలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ భవనం ఈ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కుప్పకూలడంతో.. ఆ శిథిలాలు పడి పక్కనే ఉన్న మరో అపార్ట్‌మెంట్‌లో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే మాత్రం ప్రాణ నష్టం అధికంగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. 50 గజాల్లో ఎన్ని అంతస్తులు కట్టుకోవచ్చు. హైదరాబాద్‌లో చిన్న స్థలంలో ఇల్లు నిర్మించాలనుకునేవారికి అంతస్తుల విషయంలో అనేక సందేహాలు ఉంటాయి. ముఖ్యంగా 50 గజాల స్థలంలో ఎన్ని అంతస్తులు నిర్మించవచ్చనే ప్రశ్నకు ప్రభుత్వ నిబంధనలు స్పష్టమైన పరిమితులు విధిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో భవన నిర్మాణ అనుమతులు ప్రధానంగా విధానం ద్వారా అమలవుతున్నాయి. 75 చదరపు గజాల వరకు ఉన్న నివాస ప్లాట్లకు గ్రౌండ్ లేదా గ్రౌండ్+1 అంతస్తు నిర్మాణానికి ప్రత్యేక మినహాయింపు ఉంది. అయితే ఆ నిర్మాణాన్ని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయడం తప్పనిసరి.

అంటే 50 గజాల స్థలంలో నేరుగా 7 అంతస్తుల భవనం నిర్మించడానికి సాధారణ అనుమతి లేదు. అధికారిక ఫ్లోచార్ట్ ప్రకారం 75 గజాల వరకు ఉన్న ప్లాట్లకు గ్రౌండ్+1 వరకు మాత్రమే ఈ ప్రత్యేక రిజిస్ట్రేషన్ మినహాయింపు వర్తిస్తుంది. అంతకంటే ఎక్కువ అంతస్తులు నిర్మించాలంటే సంబంధిత భవన నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక అనుమతి అవసరం. ప్రస్తుతం ఉన్న నిర్మాణ కేటగిరీల ప్రకారం 75 చదరపు గజాల నుంచి 240 చదరపు గజాల వరకు కొన్ని నివాస నిర్మాణాలకు స్టిల్ట్+2 లేదా గ్రౌండ్+1



పరిధిలో అనుమతులు ఉన్నాయి. 50 చదరపు మీటర్లకు పైగా, 500 చదరపు మీటర్ల వరకు ఉన్న ప్లాట్లకు కొన్ని సందర్భాల్లో స్టిల్ట్+3/గ్రౌండ్+2 వరకు తక్షణ అనుమతి కేటగిరీ చూపుతోంది. అయితే ప్లాట్ పరిమాణం ఒక్కటే నిర్ణయాత్మకం కాదు; రోడ్డు వెడల్పు, సెట్‌బ్యాక్‌లు, జోనింగ్, భవనం ఎత్తు, పార్కింగ్ తదితర నిబంధనలు కూడా వర్తిస్తాయి.

### 7 అంతస్తులు నిర్మించాలంటే?

7 అంతస్తుల భవనం సాధారణ చిన్న-ప్లాట్ సెల్ఫ్-సర్టిఫికేషన్ పరిధిలోకి రాదు. ముఖ్యంగా భవనం ఎత్తు 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ అయితే దాన్ని హై-రైజ్ భవనంగా పరిగణిస్తారు.

# మెగాస్టార్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు

## ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 22

శనివారం కూకట్పల్లి నియోజక వర్గం ఖైనదీ కాలని 9 వ ఫేస్ లో మెగా అభిమానుల మహేష్ , శేషాద్రి నాయుడు ఆధ్వర్యంలో అందరి వాడు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మరెడి ప్రేమ కుమార్ పాల్గొని మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి , అన్నదాన కార్యక్రమం లో పాల్గొని,చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్ ,పోలేబోయిన శ్రీనివాస్, అశోక్ మాదాసు గంగాధర్ , మెగా స్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు





ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం మండల ప్రతినిధి ఆగస్టు 22.

రాజుపాలెం . పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శనివారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ పులిబండ్ల అశోక్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి భారీ కేకును కోసి చిన్నారులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు పగడాల శ్రీనివాసరావు, సఖినాల ధర్మారావు, కేదారి రమేష్, చిట్టెంశెట్టి గోపి, చంద్రశేఖర్ నాయక్, చౌక్కా మల్లికార్జున రావు, పెమ్మా చిన చెన్నయ్య, వసంతపు చిన వెంకటేశ్వర్లు, పులిబండ్ల అంకమ్మరావు, సమారి సైదారావు, ఆకుల కోటేశ్వరరావు, మొర్రిబోయిన రామాంజనేయులు, కాంట్రగుంట వెంకటేశ్వర్లు, పోతంశెట్టి వెంకట్రామయ్య, గుబిలి కోటేశ్వరరావు వందలాది చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా హన్మకొండలో ర్యాలీ




ఐ ఎన్ బి టైమ్స్ ఆగష్టు 22: ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి హత్యకు నిరసనగా హనుమకొండ డిఇఓ కార్యాలయం నుంచి హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం వరకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు (వడుప్స )భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో టీచర్లు, బోధన సిబ్బంది,బోధనేతర సిబ్బంది కూడా పాల్గొని హత్యను తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడుల విషయంలో వారు నిరసన వ్యక్తం చేశారు. విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి భద్రత కల్పించాలని ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారి కోరారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఉపాధ్యాయులు బోధించుటకు వసతులు కల్పించాలని వారు కోరారు. ఈ ఘటనపై అందరి సంఘీభావమును వారు కోరారు. అలాగే పట్టాభద్రుల ఎమ్మెల్సీలు, విద్యావేత్తలు, విశ్లేషకులు, వారి వారి నిరసనలను వ్యక్తం చేస్తూ ఆ కుటుంబం తరపున నిలబడాలని కోరారు. ఆశించిన మేరకు విద్యా రంగం నుండి ప్రతిస్పందన రాకపోవటం విచారకరమని అన్నారు.

# అధికారుల స్పందనతోనే సమస్యల పరిష్కారం..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 22: అధికారుల స్పందనతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, గ్రౌండ్ లెవల్లో అధికారులు పరిష్కరాల మార్గాలు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కజ్జం సైదయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, అన్వర్, యంగ్ ప్రొపెషనల్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్ హెచ్.పి రోడ్డు భూములను 22-A నుండి తొలగించాలని

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి వినతిపత్రం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 22

మూసాపేట్ డివిజన్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) ప్రాంతంలోని తమ భూములను 22–ఏ (నిషేధిత జాబితా) నుండి తొలగించాలని కోరుతూ మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నివాసితులు కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. మూసాపేట్ పటేల్ నగర్ (హెచ్.పి రోడ్డు) లో అనేక సంవత్సరాల క్రితం పట్టా భూములు కొనుగోలు చేసి నివాసం ఏర్పాటు చేసుకున్న ఇళ్ళను 22–ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు, బ్యాంక్ రుణాలు, నిర్మాణ అనుమతులు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ భూములకు సంబంధించిన అన్ని రకాల హక్కు పత్రాలు స్థానికుల వద్ద ఉన్నాయని, వీటిని పరిశీలించి తక్షణమే 22–ఏ నుండి తొలగించేలా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు.

దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూము జగదీష్, తూము మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, ఆంజనేయులు,రాకేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


# ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 22 :

పట్టణంలోని 10వ వార్డులో ఎమ్మెల్యే, మాచర్ల అభివృద్ధి ప్రదాత శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి ఆదేశాల మేరకు, మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య గారి ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటిని సందర్శించి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వేముల మంగమ్మ, చెల్లా నాగమణి, మల్లెల శివ, బత్తుల చెన్నకేశవులు, మంజుల చెన్నయ్య, చల్ల రాజారత్నం, సుధాకర్, యూనిట్ ఇన్‌చార్జి కేతావత్ శంకర్ నాయక్తో పాటు వార్డుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు షేక్ జానీ భాష63వ బూత్ ఇన్‌చార్జి, 10వ వార్డు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 50 గజాల్లో 7 అంతస్తులు.. ఇద్దరి మృతి







ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 22 శేరిలింగంపల్లి ప్రతినిధి:సైబరాబాద్ మున్సిపల్ అధికారులపై మానవ హక్కుల కమిషన్ కేసురైట్స్ లాయర్ రామారావు ఇమ్మనేని ఫిర్యాదుతో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ డి . నంబరు .1332/×చీ /2026గా కేసు నమోదు చేసింది. సైబరాబాద్‌లో నాలకు అనుకుని కేవలం 50 చదరపు గజాల స్థలంలో 7 అంతస్తుల భవనం నిర్మించడంలో ఫీల్డ్ సిబ్బంది నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. భవనం కూలిపోవడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన ఉమేష్ కారే (34), మోపట్ (42) మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని రామారావు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డా. జి. శ్రీజన ప్రతివాదిగా ఉన్నారు. కేసు 24యూ. న కమిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయంలో జోనల్ అధికారుల నిర్లక్ష్యం బట్ట బయలయ్యా అవకాశం ఉన్నట్లు సమాచారం

# చిరంజీవి సేవా స్ఫూర్తి ప్రతిధ్వనించింది

## కూకట్‌పల్లిలో ఉచిత రక్తదాన శిబిరం విజయవంతం..



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 22 పద్మవిభూషణ్, డాక్టర్ కొణిదెల శివశంకర వరప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఒక అందమైన సేవా కార్యక్రమం జరిగింది. కెపిహెచ్బి 3వ ఫేజ్‌లోని రామ్యా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరం ఈ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, ప్రాణాలను రక్షించే పుణ్యకార్యంగా మార్చింది.

సందీప్ ధన పాల్, అరవింద్ చెర్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడ ుతూ, రక్తదానం చేయడం అంటే ఒకరి జీవితంలో ఆశను వెలిగించడం అని అన్నారు. అలాగే, యువత స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమని, అది సమాజానికి బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు.

చిరంజీవి సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. పలువురు యువకులు, కుటుంబ సభ్యులు, అభిమాన ులు, స్థానికులు ఎంతో ఉత్సాహంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి వెనుక ఒకే సందేశం కనిపించింది--- "జీవితం విలువైనది... కాబట్టి అవసరమైన వారికి చేయూత తప్పనిసరి."

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రావణ్ కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి, జున్ను సాయి శ్రీనివాస్, వాలా వాలా నాయుడు, రాంబాబు నాయుడు, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్. ఎన్. రెడ్డి, తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లిలో జరిగిన ఈ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ఉచిత రక్తదాన శిబిరం మనకు ఒక సందేశం ఇస్తోంది: రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు---అది ఇంకొకరి జీవితానికి మీరు చూపించే ప్రేమ, సహాయం. అవసరంలో ఉన్న వారి కోసం మనం ముందడుగు వెయ్యాలని.

## అలుగురాజుపల్లిలో ఓటర్ల జాబితా సర్ హియరింగ్



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి, ఆగస్టు 22:
మాచర్ల నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా అలుగురాజుపల్లిలో హియరింగ్ కార్యక్రమం నిర్వహించారు. మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు హియరింగ్ ప్రక్రియను చేపట్టారు.

ఈ సందర్భంగా ఓటర్ల జాబితాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన వివరాలను పరిశీలి ంచారు. ప్రజల నుంచి అవసరమైన పత్రాలు, వివరాలను స్వీకరించి నిబంధనల ప్రకారం పరిశీలన చేపట్టారు.

ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండేలా సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని హియరింగ్ ప్రక్రియను కొనసాగించారు.


## బస్సు ఎక్కుతుండగా ప్రమాదం,డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు



ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల ఆగస్టు 22:కంచికచర్ల మండలం పరిటాల గ్రామం లో బస్సు ఎక్కే సమయం లో ప్రమాదం చోటుచేసుకుంది. పరిటాల కు చెందిన షేక్. సమీర, తండ్రి కరీముల్లా , ఈరోజు విజయవాడ వెళ్లేందుకు పరిటాల సెంటర్ లో బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ఘటన జరిగింది .బస్సు ఎక్కుతున్న సమయంలో డ్రైవర్ బస్సును ఆపకుండా ముందుకు కదిలించడం తో సమీరా ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. బస్సు ముందుకు వెళ్లిన వెంటనే స్థానికులు అరుపులు, కేకలు వేయడంతో డ్రైవర్ బస్సును ఆపినట్లు చెప్పారు.

డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. గాయపడిన సమీర ను స్థానికుల సహాయంతో అంబులెన్స్ లో నందిగామ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి సిటీ స్కాన్ చేసిన అనంతరం కడుపు భాగం లో అంతర్గతంగా తీవ్ర గాయం అయినట్లు వైధ్యులు గుర్తించారు . ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి..





ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్ట్ 22 శేరిలింగంపల్లి ప్రతినిధి: సీ.ఆర్. ఫౌండేషన్ వ్యవస్థాపక కోశాధికారి.మాజీ పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ) సురవరం సుధాకరెడ్డి ప్రధమవర్ధంతి సందర్భంగా సీఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె నారాయణ నివాళులర్పించారు.

సురవరం సుధాకర్ రెడ్డి.సి. ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపన దగ్గర నుండి పలు ఉన్నత హోదాలలో ఫౌండేషన్ అభ్యున్నతికి తుది శ్వాస వరకు కృషి చేశామమన్నారు.సి.ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయకుమార్, కార్యద ర్శులు మాజీ శాసనమండలి సభ్యులు పి.జే చంద్రశేఖర రావు, చెన్నమనేని వెంకటేశ్వర రావు, పిడికిటి సంధ్యాకుమారి, వృద్ధాశ్రమం సలహామండలి సభ్యులు మల్లంపాటి వెంకటేశ్వర రావు.రాజేంద్ర రావు,తమ్మారెడ్డి తాన్యా కుమారి, ఐదుకల్లు అరుణ, వెలువోలు సాంబశివరావు, మేనేజర్ శ్రీనివాస్, వృద్ధాశ్రమ వాసులు మహిళా సంక్షేమ కేంద్రం వృత్తి విద్య శిక్షణ పొందుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం..!

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 22:
స్వచ్ఛాంధ్రతోనే ప్రజల సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రారంభించారు. వడ్డె ఓబన్న సెంటర్ లో చీపిరి చేతబట్టి రోడ్లను శుభ్ర పరిచారు. అనంతరం 18వ వార్డులో ఇంటింటికీ తిరిగి, పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజల వద్ద నుంచి సేకరిస్తున్న ఘన వ్యర్ధాలను పరిశీలించారు. ప్రజల ఇళ్లకు నేరుగా వెళ్లి.., వారి సమస్యలను, మున్సిపల్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పంప్ హౌస్ ను సందర్శించి, అమృత్ స్కీం పథకం అమలుకు తరలించిన పైపులను పరిశీలించారు. మున్సిపల్ శాఖ క్వారీలోని నీటి మట్టాన్ని, పంపు హౌస్ లోని మోటర్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, పోలూరి నరసింహారావు, కొమెర దుర్గారావు, అనంతర రాములు, వజ్రం నాయక్, సంబోజు వేణు, క్రాంతి కుమార్, లాల్, మంజుల వెంకటేశ్వర్లు, పెద్ద అంజి, చిన్న అంజి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.

- పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం.
- మొక్కలను నాటి, ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ముసునూరు, ఆగస్టు 22 ముసునూరు మండలం కాట్రేనిపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగామొక్కలను నాటి, అందరరీ చేత జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆలోచన చేసి, ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. స్వచ్ఛమైన పరిసరాలు, పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో స్వర్ణాంధ్ర-స ్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఎంతో కీలకమైనది అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని, ప్రతి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ద గలమని అన్నారు.

పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని అన్నారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వినియోగాన్ని పూర్తిగా మానివేసి, వాటిస్థానంలో గన్ని, క్లాత్ బ్యాగులను వినియోగించుకోవాలని అన్నారు. నా ఇల్లు, నా వీధి, నా గ్రామం, నా పట్టణం అనుకుని స్వచ్ఛంగా ఉండాలనే సంకల్పంతో ముందుకు రావాలని అన్నారు. మన జిల్లాను స్వచ్ఛంగా, ఆరోగ్యంగా, పచ్చగా, అభివృద్ధి పథంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అదనపు తరగతి గదులు అసంపూర్తిగా నిర్మాణం చేసి వదిలేసారని, వాటిని పూర్తిచేయాలని, ఉపాధ్యాయులు కొరత ఉందని, ఖాళీలు భర్తీ చెయ్యాలని గ్రామస్తులు కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, వివిధ శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హస్నాబాద్ తండాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణపై హియరింగ్



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి ఆగస్టు 22:మాచర్ల మండలం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా మాచర్ల రూరల్ మండలంలోని హస్నాబాద్ తండాలో హియరింగ్ ప్రక్రియ నిర్వహించారు.అర్హులైన ఓటర్ల వివరాలు, దరఖాస్తులు మరియు అభ్యంతరాలను అధికారులు పరిశీలించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొని హియరింగ్ ప్రక్రియను నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు

## కెపిహెచ్బి లో ఏటీఎం మోసం.. నిందితుడి అరెస్టు



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 22
కెపిహెచ్బి ఏటీఎం వద్ద దృష్టి మరల్చి మోసానికి పాల్పడిన కేసులో కురంగి విద్యాసాగర్ (32)ను కెపిహెచ్బి పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 13న కే పి హెచ్ డి 9వ ఫేజ్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద ఓ 56 ఏళ్ల మహిళ రూ.2 లక్షలతో ఉండగా, సహాయం చేస్తానని చెప్పిన నిందితుడు కొంత నగదు తీసుకుని, నకిలీ ఫోన్‌పే లావాదేవీ చూపించి మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు చేపట్టి ఈ నెల 21న నిందితుడిని, అతని సహచరుడు బాలాజీని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.70 వేల నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో 19 కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ తీసుకున్న చర్యలు ఎక్కడ...?

**- ప్రశ్నిస్తున్న నగర ప్రజలు.**

**-టౌన్ ప్లానింగ్. చైన్ మెన్లు. బిల్డర్లను నిలదీస్తాం..! పబ్లిక్ టాక్..**

**- కదిలోచ్చిన ప్రతిపక్ష పార్టీ నేతలు.**



ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 22 శేరిలింగంపల్లి ప్రతినిధి: అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ యజమానులు బిల్డర్లపై తక్షణమే చర్యలు తీసుకుని విచారణ జరిపించాలని గచ్చిబౌలి డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జోనల్ కమిషనర్ అమీత్ నారాయణ్ స్థానిక ప్రజల డిమాండ్ మేరకు యజమానులు. బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకొని పక్షంలో జిహెచ్ఎంసి అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని. ఇలాంటి బిల్డర్ అవగాహన యజమానులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న తలెత్తింది. ఎక్కడ చూసినా ఎనిమిది అంతస్తులు నిర్మాణాలు జరుపుతున్న జోనల్ కమిషనర్ విచారణ ఎందుకు చేయడం లేదని ప్రజలతో పాటు. ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు.ఏది ఏమైనా తక్షణమే విచారణ జరకపోతే అధికారులపై రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫిర్యాదు చేయడం జరుగుతుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్. చైన్ మెన్లు. జిహెచ్ఎంసి సిబ్బంది. అటెండర్లు. కాంట్రాక్ట్ సిబ్బంది. ఇలాంటి అవినీతి వ్యసనాలకు పాల్పడి చివరకు మృత్యువాతకు గురి తీసుకొచ్చారు. ఇలాంటి సంఘటనలు జరిగిన సమయంలో ఐఏఎస్ జోనల్ కమిషనర్ అక్రమ బిల్డింగుల నిర్మాణాలు ఎక్కడ జరుగుతున్నాయే. ఎవరు అవినీతికి పాల్పడుతున్నారో ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

40 గజాలలో 8 అంతస్తులు నిర్మించడంతో బిల్డింగ్ కుప్పకూలడంతో అపార్ట్మెంట్ ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నారు.గతంలో కూడా కూలిన పలు భవనాలు. టౌన్ ప్లానింగ్. చైన్ మెన్లు తప్పుడు రిపోర్టులతో సపోర్టులు బిల్డర్లకు ఇస్తున్నట్లు సమాచారం. అధికారులు. ఫ్లోర్ కు 2 లక్షల లంచం. అక్రమ భవనాలను నియంత్రించే నాథుడు కరువయ్యాడన్నారు. హైడ్రా కూడా నియంత్రించలేక పోవడం బాధాకరం. 5,6,7,8 ఫ్లోర్ల అక్రమ నిర్మాణాలు చేసి, లక్షల రూపాయల ఆదాయం కొరకు హాస్టళ్లు పెడుతూ అక్రమార్జనకు ల్యాండ్, రియల్ ఎస్టేట్ మాఫియ అంజయ్యనగర్, బొటానికల్ గార్డెన్స్ ఎదురుగా, మాదాపూర్ డివిజన్, కొండాపూర్. మియాపూర్. చందానగర్. అయ్యప్ప సొసైటీ. మాదాపూర్ తండా. హైటెక్ సిటీ అవినీతికి మారాయని విపక్షాలు మండిపడుతున్నాయి.

### కదలి వచ్చిన ప్రతిపక్ష నాయకులు..

సంఘటన స్థలాన్ని సందర్శించి నాలుగు నుండి ఎనిమిది అంతస్తుల వరకు ఎలా అనుమతించారని. ఇలాంటి సందర్భాలలో స్థానిక ఎమ్మెల్యే జోనల్ కమిషనర్లు. సిఎంసి నిద్రమత్తులో ఉండిపోయారా అనే ప్రశ్నలే తలెత్తుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ దందాలే పేద ప్రజల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లుతున్నాయి. ఇలాంటి సమస్యలతో కోరుకుపోయి కూలీలుగా పనిచేసే వారే శవాలుగా మారుతున్నారు. ఈ ప్రశ్నకు సమాధానం ఎవరిస్తారు చెప్పాలని ప్రజలు నిలదీస్తామన్నారు.

### రియల్ ఎస్టేట్ పడిపోయిందంట... ఎక్కడ అడ్రస్.

ఎంత అవినీతి జరుగుతుందో అక్కడ రియల్ ఎస్టేట్ రోజురోజుకు దందా పెరిగిపోతూనే ఉంది. రియల్ ఎస్టేట్ అంతరించిపోతుందని ఆరోపణలు వస్తున్న సమంజసమైన మాట కాదని స్పష్టంగా చెప్పవచ్చు. రియల్ తో. రియల్ ఎస్టేట్ దందాలు ఊపందుకోవడంతో ఇలాంటి వ్యసనాలకు జోనల్ సిబ్బంది పాల్పడుతున్నట్లు సమాచారం. అంతస్తుల కుప్పల్లో శవాలుగా బయటకి తీస్తున్న సమయంలో ఎమ్మెల్యే. సీఎం సి అధికారులకు ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### కండ్లు మూసుకుని పిల్లి పాలు తాగినట్లు ఉంది..

కొన్ని సందర్భాలలో కొంతమంది లీడర్లు ఆరోపణలు చేస్తూ ఉంటారు అది సమంజసం కాదని స్పష్టంగా ఈ ఉదాహరణ కారణమని భావిస్తున్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజలను. అధికారులను మభ్యపెట్టడం సమంజసం కాదంటున్నారు. శవాల మధ్యలో ఫైర్ సిబ్బంది వెలికి తీసిన అనంతరం ఎమ్మెల్యే కనబడడం ఎలా భావించాలో ప్రజలకు అర్థం కావడం లేదని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి.

### యజమానులు. బిల్డర్లపై చర్యలు ఎక్కడ..?

చివరికి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయ టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూలీల శవాలు చూసినా కనికరం లేకుండా పోయిందని. ఇలాంటి సిబ్బందిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని నిరుద్యోగ యువతను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్మించాలని కోరుతున్నారు. చందానగర్ కమిషనర్ కార్యాలయంలో కొంతమంది అవుట్సోర్సింగ్ సిబ్బంది చేత ముడుపులు వసూలు చేస్తున్నట్లు సమాచారం మీడియాకు అందింది. ఒక్కొక్క అటెండర్ అడ్డగోలుగా వసూలు చేసి సాయంత్రం వరకు లక్ష రూపాయలు జేబులో పెట్టుకొని ఇంటికి వెళు తున్నట్లు విశ్వాసం. అలా చేయకపోతే మాకు తృప్తి ఉండదని వాళ్లకు వాళ్లే చెబుతుంటారని ఆనవాళ్లు. కొండాపూర్. గచ్చిబౌలి. నల్లగండ్ల. మియాపూర్. చందానగర్. డివిజన్ల టౌన్ ప్లానింగ్. చైన్ మెన్లను వెంటనే సస్పెండ్. లేదా బదిలీ చేయాలని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు.

# సంఘటన్ బలమే కాంగ్రెస్ బలం...

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్.

ఐ ఎన్ బి టైమ్స్ ఆగస్టు 22 శేరిలింగంపల్లి ప్రతినిధి: కార్యకర్తే పార్టీకి వెన్నెముక,కార్యకర్త కష్టాన్ని గుర్తించే పార్టీ కార్యకర్తకు అండగా నిలిచే నాయకత్వం... ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడే సంస్థ --- అదే బలమైన కాంగ్రెస్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంఘటన్ సృజన్ అభియాన్ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని.ఇది కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే ఒక గొప్ప సంస్థాగత నిర్మాణ ప్రక్రియ అని అన్నారు. కర్ణాటక రాష్ట్ర గౌరవ్ ఎమ్మెల్సీ,రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక అబ్జర్వర్ సివి మోహన్ కార్యకర్తలే పార్టీకి బలంమని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ..పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వి జగదీశ్వర్ గౌడ్ సూచించారు.శనివారం జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మదీనాగూడ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఎంఎస్పీ కన్వెన్షన్ నందు జరిగిన డిసిసి ఎన్నిక ప్రక్రియ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ముఖ్యాతిథిగా ఎఐసిసి నియమించిన కర్ణాటక రాష్ట్ర గౌరవ్ ఎమ్మెల్సీ,రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక అబ్జర్వర్ సివి మోహన్,సత్తుపల్లి శాసనసభ్యులు రాధమయి, చైర్మన్లు శ్రీ రామ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ..శ్రీఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి చరిత్ర ఉందని సిద్ధాంతం ఉందన్నారు. ప్రజలతో దశాబ్దాల అనుబంధం ఉందని.ఈ బలాన్ని ఎన్నికల విజయంగా మార్చాలంటే బలమైన సంస్థాగత వ్యవస్థ,చురుకైన కార్యకర్తలు,ప్రతి బూత్‌లో సమర్థవంతమైన నాయకత్వం అవసరమన్నారు.మన కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నప్పుడు,వారి సమస్యలను వినడం,వారికి గౌరవం ఇవ్వడం,వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడం మన నాయకుల బాధ్యత అని,ప్రతి నియోజకవర్గంలో బూత్ కమిటీలను బలోపేతం చేయాలనే సంకల్పంతో,ప్రతి బూత్‌లో క్రియాశీల కార్యకర్తలు ఉండాలని,యువతను,మహిళలను, ఎస్సీ ఎస్టీ బీసీ,మైనారిటీ వర్గాలను సంస్థలో మరింతగా భాగస్వామ్యం చేయాలని కోరారు.మన మధ్య భేదాలు ఉండవచ్చు,కానీ పార్టీ ప్రయోజనం ముందు వ్యక్తిగత అభిప్రాయాలకు స్థానం ఉండకూడదని పేర్కొన్నారు,వ్యక్తి కంటే పార్టీ... పదవి కంటే కార్యకర్త... రాజకీయ ప్రయోజనం కంటే ప్రజా ప్రయోజనం మనకు ముఖ్యమైనదని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రతి బూత్‌ను కాంగ్రెస్‌కు బలమైన కోటగా మార్చేందుకు మనమందరం




కలిసి పనిచేయాలని ప్రతి కార్యకర్తను కలుపుదామ న్నారు.ప్రతి బూత్‌ను బలోపేతం చేద్దాం... ప్రతి ఇంటికి కాంగ్రెస్‌ను తీసుకెళ్దాం.సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన,క్రమశిక్షణ కలిగిన,ప్రజలకు అందుబాటులో ఉండే సంస్థగా నిర్మిద్దాంమన్నారు .ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కార్యకర్త మన బలం... ప్రజల విశ్వాసం మన లక్ష్యం.కాంగ్రెస్ విజయం మన సంకల్పం! భావించారు

# ఇంటింటా నెట్‌జీరో ఆదర్శ గ్రామాలే లక్ష్యం

**- ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**

**-అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు**

మాడుగుల, ఆగస్టు 22 పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చి... గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నెట్‌జీరో గ్రామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. ఇంటి స్థాయి నుంచి కాలనీ, గ్రామ స్థాయి వరకు పర్యావరణహిత విధానాలను అమలు చేస్తూ.. క్రమంగా గ్రామాలను నెట్‌జీరో కమ్యూనిటీలుగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలవరం కోడూరులో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నెట్‌జీరో కార్యక్రమాలను పరిశీలించారు.

నెట్‌జీరో గ్రామంలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధిస్తున్న లక్ష్యాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటింటా సౌర విద్యుత్ వినియోగం, పరిశుభ్రమైన వంట విధానాలు, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ, మురుగునీటి నిర్వహణ వంటి చర్యల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.వంటింటి వ్యర్థాలే సేంద్రియ ఎరువులునెట్‌జీరో కార్యక్రమాలను అమలు చేస్తున్న జె. మహేశ్వరరావు నివాసాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. మహేశ్వరరావు, ఆయన సతీమణి ఇంట్లో చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇంటి నుంచి వెలువడే తడి వ్యర్థాలను ప్రత్యేక కంపోస్టింగ్ గుంతల్లో వేస్తూ.. అక్కడికక్కడే సేంద్రియ ఎరువుగా మార్చుతున్న విధానాన్ని సీఎంకు చూపించారు. ఇలా ఇంట వండే తడి వ్యర్థాలను ఎరువుగా మార్చడం వల్ల ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గదలతో పాటు వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణకు అయ్యే శ్రమ కూడా తగ్గుతుందని వివరించారు. వ్యర్థాన్ని సమస్యగా కాకుండా వనరుగా మార్చే ఈ విధానం గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారంఇంటి నుంచి వెలువడే మురుగునీటిని రోడ్లపైకి వదలకుండా నిర్దేశిత గుంతల్లోకి మళ్లించే ఇన్‌సిటు వేస్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్ విధానాన్ని కూడా సీఎం పరిశీలించారు. దీంతో కాలనీ రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు దోమలు, ఈగల వృద్ధిని నియంత్రించవచ్చని లబ్ధిదారు వివరించారు.

ఈ విధానం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పును తగ్గించడంతో పాటు కుటుంబాలకు, చుట్టుపక్కల ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేలా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇండక్షన్ స్టవ్ పనితీరును కూడా లబ్ధిదారు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ఇంటిపై ఏర్పాటు చేసిన 3 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్‌ను సీఎం పరిశీలించారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌ను వినియోగించడం ద్వారా అదనపు విద్యుత్ వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం లబ్ధిదారు కుటుంబంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెల్ఫీ దిగారు.

# మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

ఏలూరు, ఆగస్టు 22 సిపిఐ మాజీ కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సూరవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగింది. సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సిపిఐ జాతీయ కార్యదర్శిగా అనేక పదవులలో కేంద్రస్థాయిలో పనిచేస్తూ విద్యార్థి, యువజన,కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కృష్ణ చైతన్య కోరారు. బి కే యం యు ఏలూరు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి బి కే యం యు జాతీయ ఉపాధ్యక్షులుగా ఉంటూ దేశంలోనూ రాష్ట్రంలోనూ భూమి లేని నిరుపేదలకు సాగు భూములు మరియు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రముఖ పాత్ర వహించారని ఆయన తెలిపారు. సిపిఐ తలపెట్టిన మార్పు రావాలి మార్పు తేవాలి కార్యక్రమాన్ని జయప్రదం చేసే విధంగా సుధాకర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్, క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి

ఏలూరు, ఆగస్టు 22 స్థానిక జిల్లా పౌరసంబంధాధికారి కార్యాలయం శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగాజిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్ర నాథ్ ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని, ప్రాంగణాన్ని కార్యాలయ సిబ్బంది చీపుర్లతో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరు యు.సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్, క్యారీ బ్యాగులను వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు.